# దావీదు మరియు ఇతరులు భయమును, అవమానమును జయించుట

పిల్లల ఉపాధ్యాయుడు, పిల్లల ధ్యానములు A2b తప్పక చదువవలెను.

**1. గాయపడిన, అవమానమునొందిన మరియు పిరికివైన గొఱ్ఱె పిల్లలను ధైర్యపరచుటకు నిన్ను సిద్ధిపరచుకొనుము.**


మంచి కాపరి తప్పిపోయిన, గాయపడిన గొఱ్ఱెలకొరకు కనికరమును చూపునట్లు అడుగుము.

**దేవునినుండి ధైర్యమును స్వీకరించుము.** 1 సముయేలు 17వ అధ్యాయము చదివి గొఱ్ఱేలను కాయు బాలుడు, సింహమును, ఎలుగు బంటిని, ఒక శూరుని ఏ విధముగా ఓడించెనో తెలుసుకొనుము.

**అవమానమును దేవుడే తీసివేయునుగాక! 2 సమూయేలు 11, 12 అధ్యాయములు** చదివి దావీదును అవమానమునుండి ఏ విధముగా బయటకు వచ్చెనో చూడండి.

*(హిత్తీయుడైన ఊరియాకు వ్యతిరేకముగా చేసిన అసహ్యమైన పాపమును ఎదుర్కొనుటకు దావీదుకు ధైర్యము అవసరమైయున్నది. ఊరియా భార్యయైన బత్షెబతో తన యొక్క జారత్వమును తప్పి పుచ్చుకొనుటకు ఊరియాను యుద్ధములో చనిపోవునట్లు చేసెను. ప్రవక్త నాతాను వచ్చి దావీదును ముఖాముఖిగా ఎదిరించునంతవరకు తనకు తానుగా చెడుతనమును ఒప్పుకొనలేదు. దేవునితో తన పాపము ఒప్పుకొన్న తరువాతనే తన అవమానమునుండి బయటపడెను. దావీదు యొక్క ఈ ఒప్పుదల కీర్తన 51లో చూడగలము)*

నిజమైన తప్పుకు కేవలము అవమానము యొక్క మనోవేదనకు మధ్యగల వ్యత్యాసమును తెలుసుకొనుము. కాపరియొక్క కథల పుస్తకము, 3వ భాగము, 12వ అధ్యాయము. తనను తాను చంపుకొనుటకు సిద్ధమైన ఒక విద్యార్థిని గూర్చి చెప్పుచున్నది. అతని స్నేహితుడు “ఆగుము” అని గట్టిగా అరిచెను. “నా ప్రొఫెసరు నాకు తక్కువ మార్కులు వేసినందున నేను పరీక్ష తప్పినాను. కాబట్టి ఈ విశ్వవిద్యాలయములో నేను ఇక కొనసాగలేను. నా కుటుంటబమునకు, నాకును అవమానము తెచ్చితిని. నేను తప్పక చావవలెను” అని జవాబు చెప్పెను.



అతని స్నేహితుడు “నీవు ఈ పరీక్షలో తప్పినందులకు దేవుడు దీనిని చెడుగా తలంచడు. నీవు చేయగలిగనంతవరకు బాగుగనే చేసితివి. నిన్ను నీవు చంపుకొనుట వలన అది మరెక్కువగా అవమానము తెచ్చును.” అని అతనిని నమ్మించుచు చెప్పెను.

“అయితే నేను ప్రొఫెసరు యొక్క ఖరీదైన మైక్రోస్కోపును దొంగిలించెదను”.

“వద్దు! ప్రతీకారము తీర్చుకొనుటకు దొంగతనము చేయుట నిన్ను మరింత నేరస్థునిగా చేయును. తప్పు మరియు అవమానము అనువాటిని గురించి నన్ను వివరింపనీయుము. అవమానము అనునది కేవలము మనోభావము మాత్రమే. తప్పు చేసి అవమానము నొందుట దేవుని శిక్షకు తగినదే. విశ్వవిద్యాలయపు పరీక్షలో నీవు తప్పినందులకు సిగ్గుపడుచున్నావు. అయితే దొంగతనము చేయుట, నేరము మరియు అవమానమును రెంటిని తెచ్చును”.

“నాకు ఏ తేడా కనబడుటలేదు”

“మనము సౌలురాజును గురించి రెండు విధములైన అవమానములను చదువుదాము”.

(Download *Shepherd's Storybook* freely from www.Paul-Timothy.net.)

**1 సమూయేలు 20:27–34**లో విద్యార్థి నేరము మరియు అవమానమును గురించి ఏమి కనిపెట్టిరో తెలుసుకొనుము.

- యోనాతాను తన కుటుంబమును అవమాన పరచెనని సౌలురాజు ఎందుకు చెప్పెను *(30వ)*

- ఏ నీచమైన, నిజమైన పనిని సౌలు చేయ తలంచెను *(34వ)*
- ఎవరియొక్క నేరము దేవుని యెదుట నిజమైన అవమానముగా నున్నది– సౌలుదా లేక యోనాతానుదా?

యోనాతాను దావీదుతో స్నేహముగా నుండుటవలన తన కుటుంబముమీదికి అవమానము తెచ్చెనని తండ్రి చెప్పినందులకు యోనాతాను సిగ్గుపడెను. అయినప్పటికిని, దేవుని యెదుట యోనాతానులో తప్పులేదు. అతని అసూయ పరుడైన తండ్రి సౌలురాజు, దావీదును చంపుటకు తలంచి కూడ సిగ్గుపడుట లేదు. దేవునియెదుట సౌలు హృదయము నీచమైనదిగానున్నది. ఎప్పుడైనా తల్లి, తండ్రి, గురువు, లేక అధికారి అందరి ముందు మనకు చివాట్లు పెట్టినపుడు మనము కూడా సిగ్గుపడతాము. కాని అటువంటి భావము నేరముగా లెక్కించబడదు.

విద్యార్థి సౌలు మరియు యోనాతానులను గురించి నేర్చుకొనిన తరువాత ఆశ్చర్యపడి, "ఓహో! పరీక్షలో తప్పుట అవమానము, కాని దేవుని యెదుట అది చెడుకాదు. అయితే ప్రొఫెసరు మైక్రోస్కోపును దొంగిలించుట దేవుని ఎదుట నిజమైన చెడుతనము. చెడుకాని దాని గురించి నేను సిగ్గుపడినాను, కాని దొంగతనము చేయుటకు సిగ్గుపడలేదు. ఏ విధంగా నేను అవమానముగా భావించుట మానివేయుగలను?"

"నీ పాపములను దేవుని యెదుట ఒప్పుకొనుము. ఆయన నిన్ను క్షమించును, కారణము యేసు మన పాపముల కొరకు చనిపోయెను". విద్యార్థి, తన స్నేహితుని సహాయముతో, దొంగతనము చేయుటకు ఆశపడినందులకు, ఇంకా అతని పాపములెన్నింటినో యేసునందు క్షమించమని దేవుని అడిగెను. ఆ విద్యార్థి సంతోషమును శాంతిని కనుగొనెను.

ఇతరులను ధైర్యపరచుటకు, మరియు ఓదార్చుటకు **నైపుణ్యతను అభివృద్ధి పరచుకో.**

మంచి కాపరి ఏమి చేసెనో **లూకా 15:1–10**లో తెలుసుకొనుము.

**హెబ్రీయులు 12వ అధ్యాయము** నందుచూడుము.

- శ్రమపడువారందరు, దేవుని యొక్క శిక్షణను ఎందుకు అంగీకరించవలెను?
- వారియొక్క భవిష్యత్ నిరీక్షణ ఏమైయున్నది?

గలతీయులకు 6:1–5లో తప్పిదము చేయు విశ్వాసులను ఎవరైతే చక్కబెట్టి, పూర్వస్థితికి తెచ్చుదురో వారి బాధ్యతలను కనుగొనుము.

యోహాను 20:21–23లో మారుమనస్సునొందిన పాపుల కొరకై పరిశుద్ధాత్ముడు నీ ద్వారా ఏమి చేయగలడో కనుగొనుము.

సామెతలు 18:13–14లో ఎవరైతే తాను చెడ్డవారమని భావించుదురో, వారిని ఓదార్చుటకు జ్ఞాపకముంచుకొనవలసిన రెండు విషయములు కనుగొనుము.

సామెతలు 18:13–14 **కంఠస్థము చేయుము.**

**2. వారమంతా చేయవలసిన కార్యక్రమములను తోటిపనివారితో కలసి ఆలోచన చేయుము.**

- ఎవరు ప్రార్థన మరియు ప్రోత్సాహము అవసరత కలిగియున్నారో వారిని గుర్తించి, దర్శించి, భయమును, అవమానమును లేక ఇతర సమస్యలను, దావీదు ఎదుర్కొనిన విధముగా ఎదుర్కొనుటలో దేవుని సహాయముతో మరియు క్షమాపణతో వారికి సహాయపడుము.
- ఎవరైనా దేనిని గురించియైనా చెడుగా భావించుచున్నట్లయితే, నీవు వారిని గురించి శ్రద్ధ కలిగి యున్నావని తెలుసుకొనునట్లు, వారు చెప్పునది వినుము. వారితో కలిసి ప్రార్థించుము.
- ఒక వేళ ఒక విశ్వాసి మందను విడిచి, త్రోవ తప్పి తిరుగుచున్నట్లయితే, లేక మరియొక వ్యక్తిపట్ల కఠినుడై

యున్నట్లయితే, గలతీయులకు 6:1 ప్రకారము, ఇతరల సహాయకులతో కలసి అతనిని దర్శించుము. ఒక వేళ అతను పాపము చేసినట్లయితే, శాంతముగా పూర్వస్థితికి తీసుకురమ్ము.

- రోగులను దర్శించి, యేసు నామమందు వారికొరకు ప్రార్థించుము.

**3. ముందున్న ఆరాధన సమయము కొరకు తోటిపనివారితో కలిసి యోచించుము.**

అవసరములకు మరియు స్థానిక ఆచారములకు తగినట్లుగా కార్యక్రమములను ఏర్పరచుకొనుము.

దావీదు మరియు గొల్యాతు యొక్క నాటికను ప్రదర్శించునట్లు పిల్లలను అడుగుము. వారు దానికి సంబంధించిన ప్రశ్నలు పెద్దలను అడుగుటకు సిద్ధపడి యుండవలెను.

ఆశ మరియు నిరాశలను గురించిన చిన్న వినోద నాటికను ప్రదర్శించుము.

**ఆశ:** "నాపేరు ఆశ, నావద్ద శుభవార్త వున్నది."

**నిరాశ:** "ఆగుము! నాపేరు నిరాశ, నావద్ద దుర్వార్తవున్నది! నేను చనిపోతిని"

**ఆశ:** నీవు! ఏమిమి?

**నిరాశ:** "నేను చనిపోతిని. నీకు వినబడటంలేదా? బహశ నీవు కూడ చనిపోయినట్లున్నావు"

**ఆశ:** నీవు చనిపోతివని ఎందుకు చెప్పుచుంటివి? నీనాడిని చూడనిమ్ము" (అతని చేతి మణికట్టు పట్టుకొనును) "ఓ! నీగుండె బలముగా కొట్టుకొనుచున్నది. నీవు నిజముగా చనిపోలేదు"

**నిరాశ:** "అవును నేనున్నాను. అదినేను కనిన కల. నేను చనిపోయి మేల్కొంటిని.

**ఆశ:** నిరాశ! నీవు చావుకు చాలా భయపడుతున్నావు"

**నిరాశ:** తరువాత ఏమి జరుగునోయని భయపడుచున్నాను. నేను చేసిన వాడిని గురించి సిగ్గుపడుచున్నాను"

**ఆశ:** "నిరాశ, దేవుడు నేరము మరియు అవమానమును రెంటిని ఏ విధంగా తీసివేయునో మేము వివరించెదము".(సభతో మాట్లాడుము) మన అవమానమును దేవుడు ఎలా తీసివేయునో నిరాశకు వివరించుటలో నాకు సహాయపడండి. దయచేసి నాకు సహాయపడండి. (సభలోనివారు నిరాశతో మాట్లాడునట్లుగా అగుగుము. ఒకరు లేక యిద్దరు మనుష్యులకు పేరు పెట్టి నీవు అడగవలెను)

**1 సమూయేలు 20:27-34** చదువుము లేక ప్రదర్శించుము మరియు రెండు విధములైన అవమానములను గురించి వివరించుము.

**2 సమూయేలు 11, 12 అధ్యాయములు** చదువుము లేక ప్రదర్శించుము. మరియు దావీదును అవమానము నుండి దేవుడు ఏవిధముగా విడిపించెనో వివరింపుము.

ప్రభువురాత్రి భోజనమును ప్రవేశపెట్టుటకు, 1 కొరింథీయులకు 10:16 చదువుము. మనము దేవునియందు పాలుపొందుచున్నామో వివరింపుము.

వారమంతా చేయుటకు రూపొందించిన కార్యములను ప్రకటింపుము.

ఇద్దరు లేక ముగ్గురు కలిగి యుండు గుంపులను ఏర్పరచుము. మరియు విశ్వాసులు ఒకరి కొరకు సహాయము చేసికొననిమ్ము. వారిని ప్రార్థించమని అడుగుము, వారి ఆలోచానలను స్థిరపరచుము మరియు ఒకరికొకరిని ప్రోత్సాహపరచుము.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net